క్లుప్తంగా

ఘనంగా కొరముట్ల పుట్టినరోజు వేడుక



కేక్ కట్ చేస్తున్న నాయకులు

రైల్వేకోడూరు అర్బన్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జన్మదిన వేడుక స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు ఎలగచర్ల శివప్రసాద్ రెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్‌. జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో అన్ని సమయాల్లో అండగా ఉండి ముందుకు నడిచిన కొరముట్ల శ్రీనివాసులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు ఆధిరోహించాలని కోరారు. ఈకార్యక్రమంలో హరికృష్ణారెడ్డి, రైఫ్, డీవీ.రమణ, రత్తయ్య, క్రిష్టారెడ్డి, బండారుమల్లి, శివయ్య, సిద్ధు, ప్రదీప్, శ్రీనివాసులురెడ్డి, రాజ, రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

సంబేపల్లె: అన్నమయ్య జిల్లా రాయచోటి తాలూకా ఏపీ ఎన్జీఓ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి తండ్రి దండు కృష్ణారెడ్డి(80)అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మండలంలోని అంకిరెడ్డిగారిపల్లెలో కృష్ణారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. ఆల్ ఇండియా అఖిల పంచాయతీ జనరల్ సెక్రటరి చిదంబర, వివిధ సంఘాల నాయకులు, బంధువులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వెబ్ కౌన్సెలింగ్ వద్దు



మాన్యువల్ కౌన్సెలింగ్ కోరుతున్న నాయకులు

పుల్లంపేట: ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ వద్దు అని అన్నమయ్య జిల్లా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శీపాల ఉమామహేశ్వర్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పుల్లంపేట మండల వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షుడు సుబ్బారావు, ఎస్టీయూ అధ్యక్షుడు సర్దార్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, జిల్లా కార్యదర్శి హరినాథ్, యూటీఎఫ్ నాయకులు రమణ, శ్రీనివాసులు, శివరాం ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

టీవీపురంలో ఆకేపాటి



భాస్కర్‌యాదవ్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న ఆకేపాటి

నందలూరు: మండలంలోని టీవీపురం గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి శనివారం పర్యటించారు. టీవీపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా వాలంటీర్ వింగ్ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్ వివాహ వేడుకకు ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, గొబ్బిళ్ల శ్రీనాథ్, అరిగెల సౌమిత్రి, గుండు మల్లిఖార్జునరెడ్డి, గీతాల నరసింహారెడ్డి, కల్యాణ్‌రెడ్డి, షేక్‌షావలి, మొడపోతుల సుధ, సోంబత్తిన శ్రీనివాసులు, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బస్తాల వితరణ



సిమెంట్ బస్తాలతో వెంకటరాజు

వీరబల్లి: మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీ నాయనవారిపల్లిలో నూతనంగా నిర్మించే కోదండ సీతారాముల ఆలయానికి సీతంపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు సోమలరాజు వెంకటరాజు 200 సిమెంట్ బస్తాలు వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ పదిమందికి ఉపయోగపడే శాశ్వత పనులకు తనవంతు సాయం చేస్తానన్నారు.

వేంకటేశ్వరుడికి పూజలు

సుండుపల్లె: మండలంలోని ఆరోగ్యపురంలో వెలసిన ప్రసన్న వేంకటేశ్వరస్వామికి అర్చకులు అమృనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి ప్రత్యేక అలంకరణ, అభిషేకం నిర్వహించి నైవేద్యం సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. డాక్టర్ గోపాల్ నాయక్, సుమలత, సుదర్శన్‌నాయక్, అంబికా సోనీ కుటుంబ సభ్యులు స్వామికి అభిషేక పాత్ర అందజేశారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

శనివారం బక్రీద్ పండగ ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం స్నానాలు ఆచరించి ఈద్గాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈద్గాలకు వెళ్లలేని వారు సమీపంలోని మసీదుల్లోనూ, మహిళలు ఇళ్లలోనూ ప్రార్థనలు నిర్వహించారు. ఇదిలావుంటే త్యాగమయ జీవితమే సార్థకమని ఈద్గాల్లో జరిపిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా మత పెద్దలు తెలియచేశారు. బక్రీద్ పర్వదిన విశిష్టతను వివరించారు. భగవంతుడిని మెప్పించి అంతులేని త్యాగంతో సుఖమయ జీవితాలను పొందిన స్ఫూర్తిదాయక విషయాలను తెలియచేశారు. బక్రీద్ సందర్భంగా రాజంపేట పాత ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకేపాటి, పోలా ముస్లిం సోదరులకు ఈద్‌ముబారక్ తెలియచేశారు. – సాక్షి నెట్‌వర్క్



రాజంపేట టౌన్‌లో ప్రార్థన చేస్తున్న ముస్లింలు



చిట్వేలి ఈద్గాలో ప్రార్థనలు



లక్కిరెడ్డిపల్లి ఈద్గా వద్ద ప్రార్థనలు



చిన్నమండెంలో



పుల్లంపేట: అప్పయ్యరాజుపేటలో



రాజంపేట టౌన్ పాత ఈద్గాలో ఆకేపాటి, పోలా



శెట్టిపల్లె కస్బా సమీపంలోని ఈద్గా వద్ద..



సిద్దవటం మండలం టక్కోలు ఈద్గా వద్ద..



రాయచోటి ఈద్గాలో ప్రార్థనలు



సుండుపల్లెలో...



ఓబులవారిపల్లెలో



నందలూరులో నమాజ్ చేస్తున్న ముస్లింలు



చక్రంపేటలో ప్రార్థనలు

పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

ఒంటిమిట్ట: సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రకటించిన సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని మంటపంపల్లిలో కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు అందివ్వకపోవడంతో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం మండపంపల్లిలో వైఎస్సార్‌సీపీ నేత కృష్ణారెడ్డి సతీమణి అనారోగ్యంతో మృతిచెందిన వార్త తెలుసుకున్న ఆకేపాటి వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సౌమిత్రి, గీతాల నరసింహారెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, మండపంపల్లి మల్లిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8న కడప డీఈఓ కార్యాలయం ముట్టడి

పుల్లంపేట: ఈ నెల 8న నిర్వహించే కడప డీఈఓ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంఆర్‌సీ నందు శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెంకడరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అకస్మాత్తుగా వెబ్ కౌన్సిలింగ్ జరపడానికి ఆన్‌లైన్‌లో ఆప్షన్ పెట్టుకోమని ఉత్తర్వులు జారీ చేయడం తగదన్నారు. దీనికి నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేడు ఆదివారం కడప డీఈఓ కార్యాలయ ముట్టడి చేపడుతున్నట్లు తెలిపారు. మాన్యువల్ ద్వారా బదిలీలు సాధించుకున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు శీపాల మహేష్, రమణమూర్తి, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, వల్లూరు సిద్దయ్య, సుబ్బారావు, ఎం శివరాం ప్రసాద్, మునగపాటి శ్రీనివాసులు, రమణ, హరినాథ్, అశోక్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రతిభా పురస్కారాలకు విద్యార్థుల ఎంపిక

గాలివీడు: మండలంలో ఆరుగురు విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపికై నట్లు మండల విద్యాధికారులు తెలిపారు. అనోఫియా(రవిచంద్ర స్కూల్), మూడే జతిన్ చౌహాన్ (రాయలసీమ స్కూల్), ఎస్.మహమ్మద్ ముజీబ్(హర్ష స్కూల్), పి.జయవర్ధన్(హర్ష స్కూల్), ఎం.మీనాక్షి (జిల్లా పరిషత్ హైస్కూల్, నూలివీడు), చింతకుంట నాగశృతి(జిల్లా పరిషత్ హైస్కూల్, గాండ్లపల్లి) పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు.

రాజంపేట రూరల్: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన రాజు హైస్కూల్ విద్యార్థిని రెడ్డిరాహిత్యకు ప్రతిభా పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చమర్తి జగన్‌మోహన్ రాజు, ప్రిన్సిపల్ వి.మోహన్‌రెడ్డి ఆమెకు ప్రశంసా పత్రం, షీల్డ్ అందజేసి అభినందించారు.

సిద్దవటం: సిద్దవటం నలంద పాఠశాలకు చెందిన విద్యార్థినులు భాగ్యలక్ష్మిసాయి, చంద్రిక, నిత్యా, ప్రతిభ పురస్కారాలకు ఎంపికయ్యారు. పాఠశాల అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి, కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వం ఆరు పురస్కారాలు ఇవ్వగా, అందులో నలంద పాఠశాల విద్యార్థులు ముగ్గురు ఎంపిక కావడం ఆనందాయకమనిన్నారు.

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండల విద్యార్థులు ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారు. కొత్త మాధవరం జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థి లింగాల సుప్రీత్ రెడ్డి, మండపంపల్లి పెన్నా ఇంగ్లీషు మీడియం పాఠశాల నుంచి కల్లూరు రోషిణి, చిట్టిబోయిన అలేఖ్య, బాలిపోగు మహాలక్ష్మీ, మూడె జానవి, ఒంటిమిట్ట శ్రీసాయి భారతి హైస్కూల్ నుంచి సయ్యద్ హఫ్సా సుల్తానా, కత్తిరెడ్డి విహారిక ఎంపికై న వారిలో ఉన్నారు.

నందలూరు: మండలానికి చెందిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్ విద్యార్థులు హుమేర తబసుమ్, మహమ్మద్ సుమియాబేగ్ షైనింగ్ స్టార్స్ అవార్డ్స్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భూమన శివశంకర్‌రెడ్డి శనివారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదోం తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అందించే ఈ అవార్డులకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు ప్రధానోపాధ్యాయురాలు కమల అభినందనలు తెలియజేశారు.

రెండో రోజూ కాంట్రాక్టు కార్మికుల దీక్ష

మదనపల్లె: మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల నిరాహార దీక్షలు శనివారం రెండోరోజుకు చేరాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో కార్మికులు దీక్షలు చేపట్టి తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు 15 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసిన సర్వీసు, విద్యార్హతల మేరకు ఉద్యోగం, వేతనం చెల్లించాలని కోరారు. పనిగంటలు ఎనిమిది గంటలకే పరిమితం చేయాలన్నారు. అర్హులైన కార్మికులకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేయాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ, ఉద్యోగ విరమణ 62 ఏళ్లకు పెంచాలని, చనిపోయిన కార్మికులకు రూ.10లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. దీక్షలో కన్నయ్య, కే.రెడ్డెప్ప, నాగరాజు, గోపాలకృష్ణ, మహేష్, నారాయణ, గిరి, గంగరాజు, శ్రీనివాసులు, బాబు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న కార్మికులు

9న కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన

కడప వైఎస్ఆర్ సర్కిల్: కడప కార్పొరేషన్ లో డాక్యుమెంట్ అప్లోడ్ చేయకుండా అక్రమంగా ఇంటి పన్ను మార్పు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని, యథావిధిగా భూమన వెంకటసుబ్బయ్య పేరున ఇంటి పన్ను వచ్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరుతూ 9న కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన చేపడుతున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి యస్.వెంకట శివ తెలిపారు. శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ కడప శివానందపురంలో దళిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మ ఇంటిని అక్రమంగా కూల్చివేయడంలో పాలు పంచుకున్న చెన్నూరు బాల గురవయ్య తన కొడుకు బాల కుమార్ పేరు పై రిజిస్టర్ చేసుకునేందుకు కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎలాంటి ధ్రువ పత్రాలు లేకుండానే అక్రమంగా తమ పేరుపై మార్పించుకోవడం అడ్డగోలు అవినీతికి పరాకాష్ట అని విమర్శించారు.

వాహనాల తనిఖీ



మూలపల్లె క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ బాబు

సిద్దవటం: రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే వాహనాల తనిఖీ చేపట్టామని ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. సిద్దవటం శివారులోని మూలపల్లె క్రాస్ రోడ్డు వద్ద శనివారం సాయంత్రం ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని పది మంది ద్విచక్ర వాహనదారులు, ఆటో చోదకులపై కేసు నమోదు చేసి రూ. 1800 జరిమానా విధించామని తెలిపారు. వాహనాన్ని నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఫైన్ వేస్తామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు


జూదరుల అరెస్టు

సుండుపల్లె: మండలంలోని తిమ్మారెడ్డిగారిపల్లె సమీపంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.37,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వైభవంగా జాతర

సుండుపల్లె: మండలంలోని జంగంపల్లిలో వెలసిన మరినమ్మ తల్లి జాతర ఉత్సవాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు ఉదయాన్నే పూలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి అభిషేకం, తదితర పూజలు జరిపారు. అనంతరం గావు పట్టుట, పుట్ట బంగారు తెచ్చి పూజించడంతో పాటు పొంగు పాలు తెచ్చి పొంగ పెట్టడం, సిద్ధులకు ఒక్కపొద్దు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కుబడుల్లో భాగంగా రాత్రి డప్పు వాయిద్యాలతో కోలాటం మధ్య బాణసంచా కాలుస్తూ రంగురంగుల విద్యుద్దీపాలంకరణతో చాందినీబండ్లతో ప్రదక్షిణ చేశారు.

బైక్‌పై ఏఎస్పీ



బైక్‌పై తిరుగుతూ శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డే

రాజంపేట: బైక్‌పై పర్యటిస్తూ ఏఎస్పీ మనోజ్‌రామ్‌నాథ్ హెగ్డే శనివారం పట్టణంలో శాంతిభద్రతలను పరిశీలించారు. రాజంపేట సబ్ డివిజన్‌లో బక్రీద్ పండగ నేపథ్యంలో ఆయన రాజంపేట, నందలూరు తదితర ప్రాంతాల్లో బైక్‌పై ప్రార్థనా మైదానాలు, మసీదుల వద్దుకు వెళ్లి పరిస్థితులను ఆరాతీశారు.

బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల ఎస్ఐలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు నిర్వహించేలా ఏఎస్పీ చర్యలు తీసుకున్నారు.

ఆలయంలో ఆకేపాటి ప్రత్యేక పూజలు

నందలూరు: ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక నాగిరెడ్డిపల్లెలో మారెమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఆయన హాజరైన అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం కోదండరామాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికి శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూమన శివశంకర్‌రెడ్డి, గుండు గోపాల్‌రెడ్డి, అరిగెల సౌమితరి, గుండు మల్లిఖార్జున రెడ్డి, గీతాల నరసింహారెడ్డి, పల్లె మాధవి, గంగిరెడ్డి, దుర్గారెడ్డి, గంప సుధాకర్, నడివీధి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆకేపాటిని సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

ఘనంగా కోదండరామస్వామి గ్రామోత్సవం

నందలూరు: మండలంలోని అరవపల్లె కోదండరామస్వామి ఆలయంలో శనివారం రాముల పునఃప్రతిష్ఠ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజ, మూలమంత్ర జపాలు, యంత్ర విగ్రహాభిషేకం, వేదపారాయణం, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిపారు. సాయంత్రం 5 గంటలకు ప్రదోషకాల పూజ, మహాస్నపనం(108 కలిశాలతో) ధాన్యాధివాసం, శయ్యాధివాసం, వేద స్వస్తి, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంపా సుధాకర్ మాట్లాడుతూ ఆదివారం పూజలు విగ్రహ ప్రతిష్ఠ సీతారాముల కల్యాణం నిర్వహించినట్లు తెలిపారు.



గ్రామోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు

మారెమ్మ ఆలయంలో అన్నదానం

నందలూరు: నాగిరెడ్డిపల్లిలో కొలువైన మారెమ్మ తల్లి ఆలయంలో భక్తులకు శనివారం పెద ఎత్తున అన్నదానం నిర్వహించారు. జాతర మహోత్సవంలో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక పూజలు, అనంతరం మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు దుర్గారెడ్డి, ధనుంజయనాయుడు, గోపాల్, అరిగే హరిబాబు, నారాయణ, మహేష్, పవన్‌కుమార్, దండు నాగేశ్వరరావు, సుబ్బనరసయ్య, వెంకటేష్, బాబు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

లక్ష్మీనరసింహుడికి విశేష పూజలు

గుర్రంకొండ: మండలంలోని గుర్రంకొండ, తరిగొండ గ్రామాల్లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో స్వామివార్లకు విశేషపూజలు నిర్వహించారు. శనివారం టీటీడీ వారి ఆధ్వర్యంలో తరిగొండ ఆలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావించారు. ఈ సందర్భంగా స్వామివారిని రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించారు. చారిత్రాత్మక గుర్రంకొండ కోటలోని శ్రీ నృసింహస్వామి ఆలయంలో వేకువజామేన అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని స్వామివార్లను సేవించుకొన్నారు. అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయఅర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



విశేష పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వేడుకగా లక్ష్మీ నరసింహస్వామి పుష్పయాగం

పెద్దతిప్పసముద్రం: స్వాతి నక్షత్రంలో భాగంగా లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రతిమకు శనివారం స్థానిక శివాలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో పుష్పయాగం పూజలు వేడుకగా నిర్వహించారు. వేద పండితులు మణికంఠస్వామి దేవుని ప్రతిమకు సుందరమైన పుష్పాలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: పెండింగ్‌లో ఉన్న రాయలసీమ నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర కోరారు. శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాల నీటి కొరతకు శాశ్వత పరిష్కారం అంటూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగు తల్లికి జల హారతి పేరుతో రూ.80,112 కోట్ల అంచనా వ్యయంతో గోదావరి బనకచర్ల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. అధికార పార్టీ నేతల ఆర్థిక లోటును తీర్చుకోవడం కోసమేనని విమర్శించారు. జాతీయ హోదా కలిగిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో పూర్తి సామర్థ్యంతో నిర్మించాలన్నారు. రాయలసీమలో నిర్మాణంలో ఉన్న గాలేరు నగరి, హంద్రీ నీవా, తెలుగు గంగ, వెలుగొండ, రాజోలి రిజర్వాయర్ పనుల పూర్తికి తగినన్ని నిధులు కేటాయించి, పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో వెంకట శివ, కేసి బాదుల్లా పాల్గొన్నారు.